## ధరలయిన తగ్గించు... నువ్వైనా దిగిపో మోడీ...




3

కెరటం
( సామాన్యుడి ఆయుధం )
న్యూస్
ఆదివారం 13 ఏప్రిల్ 2025
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# వనజీవి రామయ్య గారి మరణం పచ్చదనానికి తీరని లోటు

- తెలంగాణ, ఒక ప్రపంచ పర్యావరణవేత్తను కోల్పోయింది
- మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

పర్యావరణ పరిరక్షణే ప్రాణంగా బతికిన పద్మశ్రీ వనజీవి రామయ్య మృతిపట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విచారం వ్యక్తం చేస్తూ, సంతాపం ప్రకటించారు. "వృక్షో రక్షతి రక్షితః" అనే నినాదాన్ని తన శరీరంలో భాగం చేసుకుని, కోటికి పైగా మొక్కలను నాటి, ప్రపంచానికి పచ్చదనం ప్రాముఖ్యతను ప్రచారం చేసిన వనజీవి రామయ్య లక్ష్యం మహోన్నతమైన దని అన్నారు. మొక్కల పెంపకం కోసం వనజీవిగా మారిన దర్పల్లి రామయ్య జీవితం రేపటి తరాలకు ఆదర్శనీయమని కొనియాడారు. ప్రపంచ పర్యావరణ కోసం సాగిన మానవ కృషిలో వనజీవిగా వారు చేసిన త్యాగం అసమాన్యమైనదని అన్నారు. అడవులు, పచ్చదనం అభివృద్ధి దిశగా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన తెలంగాణకు హరితహారం ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు దర్పల్లి రామయ్య గారు అందించిన సహకారం గొప్పదని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. వనజీవి మరణంతో తెలంగాణ ఒక ప్రపంచ పర్యావరణ వేత్తను కోల్పోయిందని విచారం వ్యక్తం చేసారు. శోకంలో మునిగిన వారి కుటుంబ సభ్యులకు అభిమానులకు పర్యావరణ పరిరక్షకులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.



## గొప్ప పర్యావరణ ప్రేమికుడిని కోల్పోయాం

- వనజీవి మరణం.. రాష్ట్రానికే కాదు.. దేశానికే లోటు
- మరణ వార్త.. సీఎంఓ దృష్టికి తీసుకెళ్లాను
- ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- రెడ్డిపల్లిలో వనజీవి రామయ్యకు ఘన నివాళులు

5



## ఏదులాపురంలో మైక్రో ఫైనాన్స్ వేధింపులు

- నిరుపేద దళితుల ఇల్లు జప్తు చేస్తామని బెదిరింపులు
- పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకుంటామని బాధితుల ఆవేదన

2





## పద్మశ్రీ వనజీవి రామయ్య స్ఫూర్తితో మొక్కలు నాటాలి

- రాష్ట్ర మంత్రి తుమ్మల

3

## మామిడి పండ్ల విక్రయానికి ప్రత్యేక కౌంటర్

- ఉద్యాన, పట్టు పరిశ్రమ జిల్లా అధికారి ఎంవీ మధుసూదన్

4



# ఏదులాపురంలో మైక్రో ఫైనాన్స్ వేధింపులు

- నిరుపేద దళితుల ఇల్లు జప్తు చేస్తామని బెదిరింపులు
- పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకుంటామని బాధితుల ఆవేదన

**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్**

ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఎదులాపురం గ్రామంలో గల ఎస్సీ కాలనీలో మహిళలపై మైక్రో ఫైనాన్స్ సిబ్బంది వేధింపులకు పాల్పడిన ఘటన శనివారం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... మైక్రో ఫైనాన్స్ సంస్థ నుంచి ఎటువంటి సెక్యూరిటీ లేకుండా కేవలం ఆధార్ కార్డ్ , ఓటర్ ఐడి ద్వారా టేకుమట్ల కళావతి , చిలుముల అరుణ, నవిళ్ళ ధనలక్ష్మికి రూ. 50 వేల చొప్పున అప్పుగా ఇచ్చారు. ఇందులో బీమా , ప్రాసెసింగ్ ఫీజు



పేరిట రూ. 2వేలు ముందే కోత పెట్టారు. అయితే దీనికిగాను కట్టవలసిన ఒక నెల ఈఎంఐ అమౌంట్ 2వేల670 రూపాయలను సదరు నిరుపేదలు కట్టలేకపోయారు. ఈ నేపథ్యంలో సదరు మైక్రో ఫైనాన్స్ సిబ్బంది, మేనేజర్ ఆ మహిళలను డబ్బులు కట్టాలని ఇంటి ఎదుట బైఠాయించారు. కనీసం వారిని మంచినీళ్లు కూడా తాగనీయకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. అక్కడితో ఆగకుండా వారికి ఉన్న గుడిసెలను సైతం తాళం వేసి స్వాధీనపరచుకుంటామని భయభ్రాంతులకు గురి చేశారు. వారి బెదిరింపులు తాళలేక మనస్థాపానికి గురైన సదరు బాధిత దళిత మహిళలు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడతామని పేర్కొన్నప్పటికీ పట్టించుకోలేదు. ఇక చేసేది లేక సదరు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేస్తాం అనడంతో అక్కడి నుంచి కూడాయించారు. ఈ విషయంపై ఎస్సై అనిల్ ను వివరణ కోరగా... ఫైనాన్స్ వసూళ్ల పేరిట బాధితుల ఇండ్ల పైకి వెళ్లి బెదిరింపులకు గురిచేయడం చట్టరీత్యా నేరం అన్నారు. బాధితులు నేరుగా వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఫైనాన్స్ వారు నిబంధనల మేరకు నడుచుకోవాలి తప్ప చట్టాన్ని అతిక్రమించవద్దని సూచించారు.

## వనజీవికి నివాళులర్పించిన టియుడబ్ల్యూజే (ఐ జే యు) నేతలు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

పద్మశ్రీ అవార్డు గ్రహీత కోటి మొక్కలు నాటి హరిత వనాల పెంపుకు పునాదులు వేసిన వనజీవి రామయ్యకు టియుడబ్ల్యూజే( ఐజేయు) ఖమ్మం జిల్లా నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఖమ్మం జిల్లా వాసిగా ఈ ప్రాంతంలో లక్షలాది మొక్కలు నాటి ఇతరులకు మొక్కలు నాటడం పై అవగాహన కల్పించిన గొప్ప వ్యక్తి వనజీవి రామయ్య అని టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. దరిపల్లి రామయ్య గుండెపోటుతో మరణించిన విషయాన్ని తెలుసుకొని ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామంలోని ఆయన నివాసానికి వెళ్లి వనజీవి రామయ్య భౌతికకాయానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వనం వెంకటేశ్వర్లు తో పాటు , జిల్లా ఉపాధ్యక్షులు మొహిద్దీన్,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి కనకం సైదులు, ఖమ్మం నగర ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు, సీనియర్ పాత్రికేయులు కవి, రచయిత ప్రసేన్ , గోసుల నాగేశ్వరరావు, సుధాకర్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## యర్రా శ్రీకాంత్ ఆశయాలతో ముందుకు సాగుతాము

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

యర్రా శ్రీకాంత్ ఆశయాలతో ముందుకు సాగుతాము అని సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు లు అన్నారు. ఈరోజు సిఐటియు ఆధ్వర్యంలో గాంధీచౌక్ లో, సిటీ హమాలి కిరాణా హమాలి మరియు మార్కెట్లో దడవాల సంఘం ఆధ్వర్యంలో యర్రా శ్రీకాంత్ గారి సంతాప సభలు జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సభలకు సిఐటియు త్రీ టౌన్ కన్వీనర్ యర్రా మల్లికార్జున్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జరిగిన సంతాప సభలలో సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు లు మాట్లాడుతూ సిపిఎం రాష్ట్ర



నాయకులు పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఖమ్మం నియోజకవర్గ ఇన్చార్జి అమరజీవి కామ్రేడ్ యర్రా శ్రీకాంత్ గారు మనల్ని విడిచి ఈనెల ఆరో తారీఖున తుది శ్వాస విడిచారు ఆయన మరణం మనకు మన పార్టీకి తీరని లోటు ఆ లోటును పూడ్చడం మన వల్ల కాకపోయినా ఆయన ఆశయాలను ఆయన కర్తవ్యాలను ముందుకు తీసుకెళ్లాలని ప్రతి ఒక్కళ్ళు కూడా ఆయన ఎత్తిన ఎర్రజెండా దించకుండా మనం పట్టుకు వెళ్లాలని ఎర్రజెండా ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని యర్రా శ్రీకాంత్ గారు కార్మిక వర్గాల కోసం ఎన్నో పోరాటాలు చేశారని కార్మిక వర్గ హక్కుల కోసం యాజమాన్యాలతో రాజీలేని పోరాటాలు చేసేవారని కార్మిక హక్కులు సాధించేవరకు పోరాడేవారని అలాంటి యర్రా శ్రీకాంత్ గారి ఆశయాలను మనం ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా వారు కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు, సిపిఎం సీనియర్ నాయకులు బండారు యాకయ్య, వ్యాపార వర్గాల నాయకులు పగడాల మోహన్ రావు, సోమనబోయిన వెంకటేశ్వర్లు, సిటీ హమాలీ సంఘం నాయకులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ బార్ కౌన్సిల్ ఎన్నికలపై వ్యూహారచన



**ఖమ్మం లీగల్, కెరటం న్యూస్ ప్రతినిధి**

త్వరలో జరగబోయే తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో ఇండియన్ మాల లాయర్స్ అసోసియేషన్ తరపున పోటీ చేస్తున్న మద్రి ప్రకాష్ గెలుపు కొరకు రాష్ట్ర మాల మహానాడు జాక్ కన్వీనర్ దామల సర్వయ్య తో ఇండియన్ మాల లాయర్ల అసోసియేషన్ %ు% అధ్యక్ష కార్యదర్శులు రెంటాల ఆనంద్, మద్రి ప్రకాష్ లతో పాటు తెలంగాణా ఎంప్లాయిస్ అసోసియేషన్ అఫ్ మాల ఉమ్మడి జిల్లా బాధ్యులు జంగం లక్ష్మణ్ రావు, జమ్మి జైపాల్, సి హెచ్ కనకయ్య లతో పాటు మాల జర్నలిస్టులు లనుండి డి నాగరాజు,అడ్వకేట్స్ పిడతల రామ్మూర్తి, యా రామకృష్ణ , కే విజయ్, డి రాకేష్ తదితరులతో సమ్మాలోచనలు జరపడం జరిగినది.యావత్ తెలంగాణ మాల లాయర్స్ అందరు మద్రి ప్రకాష్ గెలుపుకు కృషి చేసి స్టేట్ బార్ ఎన్నికల్లో మాలల సత్తా చూపించాలని దామల్ల సర్వయ్య ఆకాంక్షించారు. మాలలు సంఘటితం కాకపోతే భవిష్యత్తులో అనేక రకాలుగా ప్రమాదం పొంచి ఉందని అన్నారు. రాష్ట్ర వ్యాపితంగా ఉన్న మాల లాయర్లు ఈ విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు..

కార్యక్రమంలో దామాల సర్వయ్య ని ఇండియన్ మాల లాయర్ల తరపున మరియు తెలంగాణా మాల ఎంప్లాయిస్ మరియు జర్నలిస్టు ల తరపున సన్మానించడం జరిగినది.

## యస్.బి.ఐ.టి. లో ముగిసిన శిక్షణా తరగతులు

**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**



ఉద్యోగ సాధనలో కోడింగ్, కమ్యూనికేషన్ తో పాటు ఆప్టిట్యూడ్ కూడా ముఖ్యమని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. కళాశాలలో 10 రోజుల సి.ఆర్.టి. శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో కృష్ణ మాట్లాడుతూ ఆప్టిట్యూడ్ శిక్షణ ద్వారా విద్యార్థులు సమస్యను చూసే విధానాన్ని మారుస్తుందని తద్వారా పరిష్కారం సులువు అవుతుందని తెలిపారు. కార్పోరేట్ రంగం ప్రాబ్లం సాల్వింగ్కు ప్రాముఖ్యతనిస్తుందని, విద్యార్థులు ఈ శిక్షణ ద్వారా అన్ని విధాలా సిద్ధంగా ఉంటారని ఆశించారు. కళాశాల లోని తృతీయ సంవత్సరపు విద్యార్థులకు అందించిన ఆప్టిట్యూడ్ శిక్షణ ద్వారా టి.సి.యస్. ఇన్ ఫోసిస్, హెచ్.సి.యల్ మరియు విప్రో వంటి అంతర్జాతీయ సంస్థల ఎంపికలకు విద్యార్థులు అర్హులని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. టైమ్ అండ్ వర్క్, స్పీడ్ అండ్ డిస్టెన్స్, రేషియో అండ్ ప్రపోర్షన్స్ వంటి అనేక అంశాల పై శిక్షణను ఇచ్చినట్లు దీని ద్వారా లాజికల్, ఎనలిటికల్, వెర్బల్ మరియు క్వాంటిటేటివ్ ఎనాలసిస్ పై అవగాహనా కలుగుతుందని వారు తెలిపారు. శిక్షణ పొందిన ప్రతి అంశంపై పరీక్షలు నిర్వహించి విద్యార్థుల స్థాయిని అంచనా వేసామని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. విద్యార్థులలోని లోటులను పరిశీలించి తదనుగుణంగా శిక్షణలను అందించి మెరుగుపరచామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్స్ శివ ప్రవీణ్, నరేష్, దుర్గా ప్రసాద్, రామ్బాబు లతో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాఽఽ ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, డాఽఽ యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రోలర్ స్కేటింగ్‌లో స్మార్ట్ కిడ్జ్ విద్యార్థిని ప్రతిభ

- వీక్షను అభినందించిన పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య

**ఖమ్మం, కెరటం న్యూస్**



రోలర్ స్కేటింగ్ క్రీడలో స్థానిక స్మార్ట్ కిడ్జ్ విద్యార్థిని పసుపులేటి వీక్ష ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్,బ్రాంజ్ మెడల్ ను సాధించింది. ఇటీవల హైదరాబాదులో ఎల్ఆర్ఐఎస్ఎ,సిఎస్ సి సంస్థ నిర్వహించిన రోలర్ స్కేటింగ్ పోటీలో వీక్ష రెండో స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ ను సొంతం చేసుకుంది. అలాగే ఎస్ ఎస్ రోలర్ స్కేటింగ్ అకాడమీ నిర్వహించిన పోటీల్లోనూ వీక్ష బ్రాంజ్ మెడల్ ను సాధించింది. రోలర్ స్కేటింగ్లో వరుసగా మెడల్స్ సాధిస్తున్న పసుపులేటి వీక్షను పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య లు శనివారం అభినందించారు. పసుపులేటి వీక్షకు మెడల్స్ , మెరిట్ సర్టిఫికెట్లు అందించి అభినందనలు తెలిపారు.

# ధరలయిన తగ్గించు... నువ్వైనా దిగిపో మోడీ...

- సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖానాపురం హవేలి: పేద ప్రజల నిత్యావసర వస్తువుల ధరలైన తగ్గించు లేదంటే నువ్వైనా దిగిపో మోడీ అని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధరలు 50 రూపాయలు పెంచడాన్ని నిరసిస్తూ సిపిఎం ఖానాపురం హవేలి మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం వినూత్నంగా కట్టెలపై వంట చేసి నిరసన తెలిపే కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమంలో నున్నా నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇబ్బడి ముబ్బడిగా ధరల రూపంలో పేద ప్రజలపై భారాలు మోపడమే కాకుండా నిన్న గాక మొన్న పేద ప్రజలు వాడుకునే వంటగ్యాస్ సిలిండర్ పై 50 రూపాయలు ధర పెంచడం సిగ్గుమాలిన చర్య అని మోడీ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. ఒకపక్క అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు తగ్గినప్పటికీ కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ ధరలను పెట్రోల్ డీజిల్ ధరలను పెంచడం నీతిమాలిన చర్య అని ప్రజల ఓట్లతోటి గెలిచి ప్రజలకు ఇబ్బందులు లేకుండా పరిపాలించాల్సిన ప్రభుత్వం ధరలు తగ్గించే అవకాశం ఉన్నప్పటికీ తగ్గించకపోగా అదనంగా సుంకాల పేరుతో ధరలు పెంచడం మోడీ చేతకానితనానికి నిదర్శనమని అన్నారు. మోడీ పెట్టుబడిదారులకు




ఊడిగం చేసే వాడిగా మాత్రమే ఉన్నాడని దేశానికి కాపలా దారు కాదని మరొకసారి రుజువైందని ఎద్దేవా చేశారు. రాబోయే రోజుల్లో ధరలు దించేదాకా పోరాటాలు చేస్తామని లేదంటే మోడిని గద్దెదించేదాకా వదిలిపెట్టమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం కార్యకర్తలు గ్యాస్ పొయ్యి మీద మేము ఇక వంటలు చేసుకోలేమని కట్టెల పొయ్యిలే దిక్కని రోడ్డుపై కట్టెల పొయ్యి పెట్టి వంట చేసి తమ నిరసన వ్యక్తం చేయడం జరిగింది. సిపిఎం హవేలి మండల కార్యదర్శి దొంగల తిరుపతరావు మాట్లాడుతూ మోడీ దివాలా కోరు విధానాలతో మళ్లీ వెనకటి రోజులు గుర్తుకొచ్చేలా ఉన్నాయని, మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక ప్రభుత్వమని ఈ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించి పోరాటాల ద్వారా మాత్రమే సమస్యలు పరిష్కరించుకోగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పిన్నింటి రమ్య, మండల నాయకులు కత్తుల అమరావతి, గాలి వెంకటాద్రి, పోతురాజు వెంకటి, తిప్పర్తి నరసింహారావు, టి మంగమ్మ, కుర్ర వెంకటస్వామి, గొర్రెముచ్చు నాగేశ్వరరావు, జట్ల ఆనందరావు, గాలి అంజయ్య, తోట నాగరాజు, వడ్డేపల్లి నరేంద్ర, సత్తెనపల్లి శ్రీను, శాఖా కార్యదర్శులు మహేష్, విజయ, సీనియర్ నాయకుల, ధనియాకుల నాగేశ్వరరావు, వై వి నారాయణ రావు, నల్లమల సత్యనారాయణ, యాదగిరి మురహరి, తోట వెంకన్న, మాచర్ల గోపాల్, బోదపూడి వీరభద్రరావు, పున్నారావు, తోటకూర శ్రీనివాసరావు, పిన్నింటి శ్రీనివాసరావు, యువజన నాయకులు శ్రీరామనేని సాయి, తదితరులు పాల్గొన్నారు.

# యర్రా శ్రీకాంత్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి తుమ్మల





ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

అమరజీవి కామ్రేడ్ ఎర్ర శ్రీకాంత్ కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ముందుగా యర్రా శ్రీకాంత్ ఫోటోకి దండ వేసి నివాళులు అర్పించారు. తదనంతరం వారి సతీమణి యర్రా సుకన్య ను, వారి కుమారులు యర్రా రంజిత్, యర్రా శ్రావణ్,యర్రా జ్ఞానేష్ లను పరామర్శించి ఎర్ర శ్రీకాంత్ గారు గురించి విచారం వ్యక్తం చేస్తూ వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ ఎర్ర శ్రీకాంత్ మరణం ప్రజలకి తీరని లోటని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే వ్యక్తి రా శ్రీకాంత్ అని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో రాయల నాగేశ్వరరావు, ఖమ్మం నగర మున్సిపల్ మేయర్ పూనుకొల్లు నీరజ, కమర్తపు మురళి, దొడ్డ నగేష్ గజ్జల వెంకన్న ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ వనజీవి రామయ్య స్ఫూర్తితో మొక్కలు నాటాలి

- రాష్ట్ర మంత్రి తుమ్మల

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

పద్మశ్రీ వనజీవి రామయ్య స్ఫూర్తితో మనమంతా మొక్కలు నాటి సంరక్షించాలని, ఇదే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అవుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి, ఖమ్మం రూరల్ మండలం రెడ్డిగూడెం గ్రామంలో స్వర్గస్తులైన పద్మశ్రీ వనజీవి (దరిపల్లి) రామయ్య పార్థివ దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వనజీవి రామయ్య ప్రకృతి ప్రేమికుడిగా దేశ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు సాధించారని, ఆయన చేసిన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం పద్మశ్రీ బిరుదుతో సత్కరించిం దని, జీవితంలో చివరి క్షణం వరకు మొక్కలు నాటారని మంత్రి తెలిపారు. పద్మశ్రీ వనజీవి రామయ్య వృక్షో రక్షతి రక్షితః అంటూ





జీవితాంతం మొక్కల పెంపకంతో గడిపారని, మొక్కలు పెంచితే మానవ సమాజానికి మంచిదనీ, పచ్చదనం ఉంటేనే మనుషులు బతుకుతారు అనీ నమ్మే రామయ్య, చదువు లేకపోయినా, చిన్న కుటుంబం ఐనా మొక్కలు పెంచడం కోసం జీవితాన్ని అర్పించారని మంత్రి తెలిపారు. గత 30 సంవత్సరాలుగా ఏ ప్రభుత్వం ఉన్నప్పటికీ వనజీవి రామయ్యకు ఏది అవసరమైతే ఆ సహాయం అందించడం జరిగిందని అన్నారు. సామాన్యులు మంచి పని సంకల్పం చేసుకొని చేస్తే ఏ స్థాయికి వెళ్తారో చెప్పేందుకు వనజీవి రామయ్య ఉదాహరణ అని అన్నారు. వనజీవి రామయ్య స్ఫూర్తితో మనమంతా ఆయన గుర్తుగా తలా ఒక మొక్క నాటి సంరక్షించాలని, అప్పుడు రామయ్య ఆత్మ శాంతిస్తుందని మంత్రి పేర్కొన్నారు. వనజీవి రామయ్య స్ఫూర్తి మనమందరం కొనసాగించాలని, ప్రజలకు ఉపయోగపడే పండ్ల మొక్కలు ఐనా ప్రతి ఒక్కరూ పెంచాలని మంత్రి పిలుపునిచ్చారు. వనజీవి రామయ్య కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరఫున ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, రూరల్ తహసిల్దార్ రాం ప్రసాద్, ప్రజాప్రతినిధులు, నగర కార్పొరేటర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ వనజీవి రామయ్య మరణం తీరని లోటు..

- కాంగ్రెస్ నేత వడ్డెబోయిన నరసింహారావు
- అమెరికా నుండి సంతాప సందేశం పంపిన వడ్డెబోయిన

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి



పద్మశ్రీ వనజీవి రామయ్య (85)అనారోగ్యంతో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించడం పట్ల అమెరికాలో ఉన్న వడ్డేబోయిన నరసింహరావు తీవ్ర దిగ్భ్రాంతికి గురై వారి కుటుంబానికి సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు. కోటి మొక్కలు నాటి పకృతి ప్రేమికుడిగా పేరుగాంచిన ఆయనను 2017లో కేంద్రం పద్మశ్రీ అవార్డుతో సత్కరించింది. వారి మరణంతో స్వస్థలం ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. చెట్ల మీద ఉన్న ప్రేమతో వాళ్ళ మనవరాలకు మొక్కల పేర్లు పెట్టడం ఆయనకు మొక్కల మీద ఎంత ప్రేమ ఉందో తెలియజేస్తుంది. మొక్కల పేర్లు వాళ్ళ మనవరాలకు పెట్టటం చాలా అభినందనీయం. సంతాపం తెలిపిన వారిలో 25వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దాసరి పూర్ణ, సెక్రటరీ రాధాకృష్ణ, రాకోండే కృష్ణ, నగర ఎస్సీ సెల్ నాయకులు మార్కంపూడి నాగభూషణం, పంది నరేష్, బొడ్డు మధు, గట్టి కొండ గురుమూర్తి, బండారు శ్రీను, మైనార్టీ నాయకులు ఎస్కే ఖాజా, కందికొండ శ్రీను, అనిసెట్టి గిరి తదితరులు తెలిపారు.

# సంస్కృతాన్ని ద్వితీయ భాషగా తీసుకురావాలనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

- ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో ద్వితీయ భాషగా సంస్కృతాన్ని తీసుకురావాలనే ఇంటర్ బోర్డ్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) డిమాండ్ చేస్తోంది. రాష్ట్రంలో 430 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉండగా వాటిలో సుమారు లక్షన్నరకు పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు. ఇప్పటి వరకు తెలుగు మరియు హిందీ ద్వితీయ భాషగా కొనసాగుతున్నాయి . ఇప్పుడు సంస్కృతాన్ని తీసుకుని రావటం వల్ల సరైన బోధనా సిబ్బంది లేక విద్యార్థులు నష్టపోయే అవకాశం ఉంది. గత ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలలో 10 వ తరగతి వరకు తెలుగు తెలుగును తప్పనిసరి చేస్తూ 2018 లో చట్టం తీసుకువచ్చింది. దీని ద్వారా ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు సంస్కృతాన్ని నేర్చుకునే పరిస్థితి లేదు. ఇంటర్ లో సంస్కృతాన్ని తీసుకుని రావటం వల్ల విద్యార్థులు నష్టపోయే అవకాశం ఉంది. కావున ఇంటర్ బోర్డ్ సంస్కృతాన్ని ద్వితీయ భాషగా తీసుకురావాలనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలనీ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తోంది.

## దార్శనికుడు వనజీవి రామయ్య

- మాజీ ఎమ్మెల్యే డా.చంద్రావతి



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

కొటి మొక్కలు నాటి... ప్రకృతిపై ప్రేమను పంచి... మొక్కలు నాటడానికే తన జీవితాన్ని అంకితం చేసిన ఆదర్శమూర్తి వనజీవి రామయ్య మరణం దేశానికే తీరని లోటు అని మాజీ ఎమ్మెల్యే డా.బాణోత్ చంద్రావతి కొనియాడారు. ఇంటి పేరును వనజీవిగా మార్చుకొని, కోటికి పైగా మొక్కలు నాటి అనేక రికార్డులు సృష్టించిన రామయ్య కు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ఇచ్చి సత్కరించిందని ఈ సందర్భంగా డా.చంద్రావతి తన సంతాప సందేశంలో పేర్కొన్నారు. వనజీవి రామయ్య (దరిపల్లి రామయ్య) కుటుంబంతో తమ కుటుంబానికి మంచి అనుబంధం ఉందని అమె గుర్తు చేసుకున్నారు. వనజీవి రామయ్య మృతి రాష్ట్రానికి, దేశానికి తీరని లోటనీ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రామయ్య కుటుంబ సభ్యులకు డా.చంద్రావతి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రామయ్య జీవితం నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. దాదాపు అరవై ఐదు సంవత్సరాల పాటు మొక్కలు నాటుతూ చివరికి తన ఆరోగ్యం సహకరించక పోయినా మొక్కలు నాటే కార్యక్రమానికి విరామం ఇవ్వని గొప్ప వ్యక్తి అని తన సంతాప సందేశంలో అమె పేర్కొన్నారు. ఆయన లేని లోటు తీరనిదని అన్నారు.

## వనజీవి రామయ్య మృతి సమాజానికి తీరని లోటు...

- మాజీ ఎంపీ నామ సంతాపం



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

దార్శనికుడు, పర్యావరణ పరిరక్షణకు తన జీవితాన్ని అంకితమిచ్చిన పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. వనజీవి రామయ్య గారు 'వృక్షో రక్షతి రక్షితః' అనే నినాదంతో కోట్లాది మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణలో వెలకట్టలేని సేవలు అందించారన్నారు. ఆయన హరితయాత్ర దశాబ్దాల కాలంగా కొనసాగిందన్నారు. ఆయన మృతితో పర్యావరణ ఉద్యమానికి తీరని లోటు అని నామ పేర్కొన్నారు. వనజీవి రామయ్య సేవలు చరిత్ర లో చిరస్మరణీయంగా నిలిచిపోతాయన్నారు. నామ ముత్తయ్య ట్రస్ట్ ద్వారా చేసిన పలు సేవ కార్యక్రమాల్లో వారు పాలు పంచుకున్నారని, నాడు వారు చేసి సేవ కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు. వనజీవి రామయ్య గారు తన జీవితాన్ని పచ్చదనానికి అంకితం చేసి, యావత్తు ప్రపంచానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ, ఆయన కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# మామిడి పండ్ల విక్రయానికి ప్రత్యేక కౌంటర్

- ఉద్యాన, పట్టు పరిశ్రమ జిల్లా అధికారి ఎంవీ మధుసూదన్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం జిల్లాలో మామిడి పంట పండించే రైతుల ప్రయోజనార్థం ఒక ప్రత్యేక మామిడి పండ్ల విక్రయ మార్కెట్ ను ఖమ్మం పట్టణంలో ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ పక్కన వీధి వ్యాపారుల ప్రాంగణంలో ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆదేశాల ఇవ్వడం జరిగినది. కావున మామిడి మార్కెట్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ మార్కెట్లో నేరుగా రైతులు వారి మామిడి పండ్లను తీసుకువచ్చి వినియోగదారులకు అమ్ముకుంటారు. ఇందులో మధ్యవర్తుల ప్రమేయం ఉండదు. దీనివలన రైతులకు లాభదాయకంగా ఉంటుంది మరియు కొనుగోలుదారులకు క్వాలిటీ మ్యాంగోస్ అందుబాటులో ఉంటాయి. రైతులకు మంచి ధర అందుతుంది. ఈ మార్కెట్ ద్వారా రైతులు పండించిన పంటను వారే స్వయంగా విక్రయ కేంద్రాల ద్వారా వినియోగదారులకు కార్బైడ్ రహిత మామిడి పండ్లను విక్రయించడానికి అవకాశం లభిస్తుంది. మార్కెట్ కి మామిడి తెచ్చే ముందు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిబంధనలు

1. రైతులు వచ్చి స్వయంగా మామిడి పండ్లను మార్కెట్లో అమ్ముకోవాలి. మామిడి తోట ఉన్న రైతులకు మాత్రమే అవకాశం ఉంటుంది.
2. కార్బైడ్ రహిత మామిడి పండ్లను మాత్రమే అమ్మాలి.
3. రైపెనింగ్ చాంబర్లో ఇథలిన్ గ్యాస్‌తో





మాగబెట్టిన పండ్లను అమ్ముకోవాలి.

4. రైతులు వారి మామిడి పండ్లను ప్లాస్టిక్ క్రేట్స్ లలో తెచ్చుకొని రైపనింగ్ ఛాంబర్లో పెట్టాలి
5. జిల్లాలో మొత్తం రైపనింగ్ చాంబర్ల వివరాలు, ఖమ్మం లో అందుబాటు లో ఉన్న రైపెనింగ్ చాంబర్స్ ..

1. అమృత రైపెనింగ సెంటర్, కైకండ్లై గూడెం , వెంకటేశ్వరరావు: 9399393934.
2. మదీనా ఫ్రూట్ కంపెనీ గోపాలపురం జానీ 9866316713
3. హరిత ఫ్రూట్స్ తనికెళ్ళ నరసింహారావు 996383 2516
4. లక్ష్మీ నరసింహ ఫ్రూట్స్ మల్లారం రోడ్డు



తల్లాడ 9866384238

5. ఖాసిం ఫ్రూట్స్, రామకృష్ణాపురం, చింతకాని,9848325594.

మరియు మామిడి పండ్లను రైపెనింగ్ చాంబర్లలో మాగ పెట్టడానికి రైపనింగ్ చాంబర్ యాజమానులు నిర్దేశించిన ధరలను రైతులే చెల్లించాలి.

కావున జిల్లాలో ఆసక్తి గల మామిడి రైతులు ఈ దిగువ తెలుపబడిన ఉద్యాన అధికారులను సంప్రదించగలరు.

1. పి. అపర్ణ పాలేరు 8977714104 కూసుమంచి తిరుమలాయపాలెం నేలకొండపల్లి ఖమ్మం రూరల్
2. ఆకుల వేణు 8977714105 వైరా కొనిజర్ల కారేపల్లి, ఎన్కూర్, కామేపల్లి
3. జి .నగేష్ 8977714103 ఖమ్మం అర్బన్ , రఘునాధపాలెం, కల్లూరు, తల్లాడ,పెనుబల్లి
4. ఏ . విష్ణు ఉద్యాన అధికారి మధిర ఎర్రుపాలెం ,బోనకల్, చింతకాని,ముదిగొండ 8977714113
5. కుమారి శ్రావణి సత్తుపల్లి, వేంసూరు 8977714114

# ఘనంగా రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవం

- కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కోసం రైతు ఉద్యమం
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

**కొణిజర్ల, కెరటం న్యూస్ ప్రతినిధి**

వ్యవసాయ ఉత్పత్తుల కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలని జాతీయ స్థాయిలో రైతు ఉద్యమం లో భాగస్వాములు కావాలని రైతులకు తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు కోరారు. శనివారం కొణిజర్ల మండలం సింగరాయపాలెం గ్రామం లో అఖిల



భారత కిసాన్ సభ 89 ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ ఉత్పత్తాక ఖర్చు పెరిగి గిట్టుబాటు ధర లేక రైతులు వ్యవసాయం వదిలి ప్రత్యామ్నాయం ఎత్తుకునే పరిస్థితి దేశంలో నెలకొంది అని అన్నారు, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేసి కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం లో ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు రుణమాఫీ సంపూర్ణంగా అమలు చేయాలి అని డిమాండ్ చేశారు, పెండింగ్ రైతు భరోసా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు దొడ్డపనేని కృష్ణార్జున్ రావు, వడ్లమూడి నాగేశ్వరరావు, తీగల వెంకట్, మిద్దె రామారావు,బేగ్ రోషన్, వడ్లమూడి మధు, నల్లమోతు నాగేశ్వరరావు, రాచ్చబంట్టి రామయ్య కంకణాల బిక్షం, సత్యం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అఫ్జల్ ఆశయాలను కొనసాగిస్తాం :పోతినేని, నున్నా

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలో పార్టీ విస్తరణకు ముందు భాగంలో వున్న ఎస్ కే అఫ్జల్ ఆశయాలను ముందుకు తీసుకొనివెళ్తాము అని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, నున్నా నాగేశ్వరరావు తెలిపారు. అనారోగ్యంతో శనివారం మరణించిన సీపీఎం పార్టీ సీనియర్ నాయకుడు ఎస్ కే అఫ్జల్ మృతదేహానికి పార్టీ నాయకులు జెండా కప్పి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పోతినేని, నున్నా మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమం నుంచి ఎస్ ఎఫ్ ఐ సంఘంలో అఫ్జల్ పనిచేస్తూనే విద్యారంగ



సమస్యలపై పోరాటాలు చేశాడని తెలిపారు. అనేక ప్రజా సమస్యలపై అనేక ఆందోళనలు పోరాటాలు చేసిన ఘనత అఫ్జల్ కు వుంది అని తెలిపారు. పేద ముస్లిం వర్గాలు కోసం అనేక పోరాటాలు చేశారని, ఖిల్లా ప్రాంతంలో పార్టీ విస్తరణకు చాలా ప్రయత్నాలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు జబ్బార్, బందారు రమేష్, సుబ్బారావు , మీరా సాహిబ్, నాగులు మీరా, ఖమర్ , షౌవకత్ ఆలీ , శ్రీనువాసురావు తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప పర్యావరణ ప్రేమికుడిని కోల్పోయాం

- వనజీవి మరణం.. రాష్ట్రానికే కాదు.. దేశానికే లోటు
- మరణ వార్త.. సీఎంఓ దృష్టికి తీసుకెళ్లాను
- ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- రెడ్డిపల్లిలో వనజీవి రామయ్యకు ఘన నివాళులు

**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్ ప్రతినిధి**

తన జీవితం మొత్తం పర్యావరణ పరిరక్షణ కోసం తపిస్తూ.. కోటి మొక్కలు నాటిన వనజీవి రామయ్య వంటి గొప్ప పర్యావరణ ప్రేమికుడిని కోల్పోవడం చాలా బాధాకరమని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. శనివారం మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డితో కలిసి రెడ్డిపల్లిలో రామయ్య మృతదేహం వద్ద ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా.. ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. వనజీవి రామయ్య తపనంతా.. మొక్కలు పెంచడం, సంరక్షించడమేనని.. కోటికి పైగా మొక్కలు నాటిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. మరణించేంత వరకు వన సంరక్షణే ధ్యేయంగా శ్రమించి.. భావితరాలకు స్ఫూర్తి నింపారని అన్నారు. అలాంటి మహానుభావుడి మృతి రాష్ట్రానికే కాదు.. యావత్తు దేశానికే లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. రామయ్య మరణ వార్త విషయాన్ని ముఖ్యమంత్రి కార్యాలయం దృష్టికి తీసుకెళ్లామని, కలెక్టర్, జెసిలకు తెలిపి ఏర్పాట్లు పర్యవేక్షించాల్సిందిగా సూచించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో..: మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బైరు హరినాధ బాబు, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, మారెమ్మ దేవస్థానం చైర్మన్ టీ. వీరా రెడ్డి, కానుగుల రాధాకృష్ణ, పంతులు నాయక్, రామ్మూర్తి నాయక్, లింగాల రవికుమార్, కార్పొరేటర్ నిరంజన్, సీపీఐ నేత మౌలానా, బోడా వెంకన్న, పాపా నాయక్, మొగిలిచర్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.





# పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి పట్ల ఎమ్మెల్సీ తాతా మధు సంతాపం



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ప్రకృతి ప్రేమికుడు, హరిత స్వాప్నికుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి దరిపెల్లి రామయ్య మృతి తీరని లోటనీ, వృక్షో రక్షతి రక్షితః అన్న సిద్ధాంతాన్ని త్రికరణశుద్ధిగా ఆచరించి, మొక్కలను బిడ్డలవలే పెంచారు. ఇంటిపేరునే వనజీవిగా మార్చుకొని కోట్లాది మొక్కలకు ప్రాణం పోశారు. పర్యావరణ హితమే తన ఊపిరిగా భావించిన ఆయన, ఆరోగ్యం సహకరించకున్నా మొక్కలు నాటే ఉద్యమాన్ని మాత్రం ఆపలేదు. వారి జీవితం భవిష్యత్ తరాలకు స్ఫూర్తి. పకృతి ప్రియుడు, పద్మశ్రీ వనజీవి రామయ్య శనివారం గుండెపోటుతో తుదిశ్వాస విడిచి మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రామయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## పద్మశ్రీ రామయ్య మృతిపట్ల ఎంపీ వద్దిరాజు సంతాపం..

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



ఇంటిపేరునే వనజీవిగా మార్చుకున్న పద్మశ్రీ దరిపల్లి రామయ్య మృతి పట్ల రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చెట్లనే ప్రాణంగా ప్రేమించిన వ్యక్తి వనజీవి రామయ్య మరణం ధరిత్రికి తీరని లోటని అన్నారు. కోటికి పైగా మొక్కలు నాటి, పద్మశ్రీ అవార్డు దక్కించుకున్న రామయ్య ఖమ్మం జిల్లా ఖ్యాతిని ఖండాంతరాల కు చాటి చెప్పారని వద్దిరాజు రవిచంద్ర గుర్తు చేసుకున్నారు. తన మనవరాళ్లకు సైతం మొక్కల పేర్లు పెట్టుకున్న నిజమైన ప్రకృతి ప్రేమికుడు రామయ్య అంటూ ఆయన సంతాప ప్రకట నలో కొనియాడారు. వనజీవి రామయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. పద్మశ్రీ రామయ్యను భావి తరాలు చిరకాలం గుర్తు పెట్టుకునేలా తెలంగాణ ప్రభుత్వం ఆయన స్మారకాన్ని ఏర్పాటు చేయాలని ఎంపీ రవిచంద్ర కోరారు.

## రామయ్య మృతి జాతికే లోటు

- రామయ్య యావత్ జాతికే తలమానికం
- రామయ్య మృతదేహం వద్ద నివాళులార్పించిన టీఎన్జీవో నేతలు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఆకస్మికంగా మృతిచెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత కోటి మొక్కల ప్రదాత వనజీవి దరిపల్లి రామయ్యకి నివాళులు అర్పించిన టీఎన్జీవోస్ జిల్లా ఆడుక్షులు గుంటుపల్లి శ్రీనివాస్. ఈ సందర్భంగా అయనమృతదేహంపైన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం రామయ్య భార్య, కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు.

# పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి తీరని లోటు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



'వనజీవి'గా ప్రసిద్ధి చెందిన సామాజికవేత్త, పద్మశ్రీ అవార్డు గ్రహీత దరిపల్లి రామయ్య మృతి పట్ల పీసీసీ మెంబర్ ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావీద్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.ప్రకృతి, పర్యావరణం లేనిదే మానవ మనుగడ అసాధ్యమని విశ్వసించి, ఈ సిద్ధాంతానికి తమ జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు రామయ్య గారని కొనియాడారు. సామాన్య వ్యక్తిగా మొక్కలు నాటడం ద్వారా సమాజాన్ని స్ఫూర్తివంతం చేసిన రామయ్య మరణం సమాజానికి తీరని లోటని, వారు చూపిన మార్గం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన వనజీవి రామయ్య గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మొక్కలు నాటే ఉద్యమంలో రామయ్య వెన్నంటి నడిచిన వారి సతీమణి జానమ్మకి, కుటుంబ సభ్యులకు మహమ్మద్ జావీద్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## వనజీవి రామయ్య మృతి తీరని లోటు

- బి.జేపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



ప్రకృతి ప్రేమికుడు,తన తుది శ్వాస వరకు పుడిమి పచ్చదనం కోసం పరితపించిన పద్మశ్రీ వనజీవి రామయ్య మరణం పట్ల బి.జే.పి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు . ప్రకృతిని గురువుగా భావించి తన యావత్ జీవితాన్ని పచ్చదనానికి అంకితం చేశారని ప్రతి రోజు విత్తనాలు సేకరించి, వాటిని నాటి, సంరక్షించి, వాటిని పెద్ద చేశారని ఇప్పుడు ఆయన నివాసం ఉండే రెడ్డిపల్లి గ్రామానికి వెళ్ళే దారిలో నీడను ఇచ్చే చెట్లన్ని ఆయన నాటినవేనని పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాదు ఉమ్మడి రాష్ట్రంలో కోట్లాది మొక్కలను నాటి పచ్చదనానిక పునాది వేసిన చెట్ల మనిషి వనజీవి రామయ్య అని, ఆయన పుడమి తల్లికి చేసిన కృషికి 2017లో భారత ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును అందజేసిందని తెలిపారు. పచ్చదనం కోసం మాత్రమే కాదు, సామాజిక చైతన్యం కోసం కూడా రామయ్య తో పాటు ఆయన భార్య , కుటుంబ సభ్యులు నిరంతర కృషి చేశారని ఆయన ద్విచక్రవాహనంపై "వృక్షో రక్షతి రక్షిత: " అనే పేరుతో పల్లె పల్లెకి తిరిగి, చెట్లను నాటి, మొక్కల పెంపకంపై అవగాహన కల్పించారని ,నిస్వార్థమైన వారి ఆశయం ఆక్సిజన్ లా..., వారి ఆచరణ పచ్చని చెట్టులా భవిష్యత్తు తరాల పర్యావరణ పరిరక్షణ ఆలోచనలకు బాటలు వేయాలని కోరారు. వనజీవి రామయ్య కి బాధాతప్త హృదయంతో అశ్రునివాళి అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## వనజీవి రామయ్యకి ఘన నివాళులు





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

వనజీవి రామయ్య అకస్మిక మృతి ఖమ్మం జిల్లా ప్రజానీకానికి ,అదే విధంగా భారతవనికే తీవ్రనీ లోటు. రామయ్య ఒక సంఘజీవిగా ఈ అవనిలో తనకంటూ ఒక స్థాయిని ఏర్పాటు చేసుకొని తనకు నచ్చిన పని, మొక్కలు నాటడం వాటిని సంరక్షించడం బాధ్యతగా తీసుకొని కోటి మొక్కలను నాటి మన దేశపు అత్యున్నత పురస్కారలలో ఒకటైన పద్మశ్రీ అవార్డు పొందిన వనజీవి రామయ్య గారు ఇక లేరు అనే వార్త తెలియగానే , టీజీవో జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ కార్యదర్శి మోదుగు వేలాద్రి వారి గృహానికి వెళ్లి వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలతో ఘన నివాళులు అర్పించి, శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ సందర్భంగా వనజీవి రామయ్య గారి భార్య, మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చడం జరిగింది.